వరి, పత్తిని కొంటాం..

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో వానాకాలంలో సాగైన వరి, పత్తి పంటలను పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. మొత్తం ఆరు వేల కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని గింజలేకుండా కొనుగోలు చేస్తామని తెలిపారు. తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పంటలకు పెట్టుబడి అందించటం దగ్గర్నుంచి వాటి కొనుగోలు వరకు ప్రతీ విషయంలోనూ రైతులను కాపాడుకోవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన చెప్పారు. వానాకాలం పంటల కొనుగోలు అంశంపై సీఎం కేసీఆర్... మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత సీజన్‌లో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మొత్తం 134.87 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయని తెలిపారు. అందులో 52.77 లక్షల ఎకరాల్లో వరి, 60.36 లక్షల ఎకరాల్లో పత్తి, 10.78 లక్షల ఎకరాల్లో కంది సాగైందని వివరించారు. ఐకేపీ సెంటర్లు, కో–ఆపరేటివ్ సొసైటీలు, మార్కెటింగ్ శాఖ ద్వారా వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. అందువల్ల తొందరపడి ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవద్దంటూ రైతులకు సూచించారు. 17 శాతం తేమకు లోబడి ధాన్యాన్ని తీసుకొస్తే... ఏ– గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ.1,888, బి–గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ.1,868 కనీస మద్దతు ధరను ప్రభుత్వమే చెల్లిస్తుందని సీఎం తెలిపారు. తాలు, పొల్లు లేకుండా ఎండబోసిన వరిధాన్యాన్ని తెచ్చి కనీస మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. తేమ ఎక్కువ ఉన్న ధాన్యాన్ని తెచ్చి ఇబ్బంది పడొద్దని అన్నారు. ధాన్యం కొనుగోలుపై ఒకట్రెండు రోజుల్లో మార్గదర్శకాలు విడుదలవుతాయని వెల్లడించారు. ఈ విషయంలో వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని కేసీఆర్ ఆదేశించారు.

పత్తిని కూడా భారత పత్తి సంస్థ (సీసీఐ) ద్వారా పూర్తిగా కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు సీఎం తెలిపారు. ఇందుకు సంబంధించి సీసీఐతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. రైతులకు ఈ విషయంలో ఏమైనా సందేహాలుంటే ఎప్పటికప్పుడు కాల్ సెంటర్ ద్వారా నివృత్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, గంగుల కమలాకర్, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే సి.లక్ష్మారెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మెన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, టెస్కాబ్ చైర్మెన్ కొండూరి రవీందరరావు, పెద్దపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ పుట్ట మధు, సీఎం కార్యదర్శి స్మితా సభర్వాల్, వ్యవసాయశాఖ కార్యదర్శి జనార్దనరెడ్డి, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల్లో 90 శాతం నిరుపేదలు

పేదరిక నిర్మూలనకు ప్రత్యేక ప్రణాళికలు

- మంత్రులు కొప్పుల, సత్యవతి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల జనాభా సుమారు 65 లక్షలు ఉండగా, వీరిలో 90శాతం మంది నిరుపేదలని రాష్ట్ర మంత్రులు కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్ ఆవేదన వ్యక్తంచేశారు. వీరిని స్వయంసమృద్ధులను చేయడం ద్వారా పేదరికాన్ని సమూలంగా రూపుమాపేందుకు సీఎంకు తగిన ప్రతిపాదనలు అందజేయనున్నట్టు ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ దామోదరం సంజీవయ్య సంక్షేమభవన్‌లో మంగళవారం ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి తీసుకున్న, ఇక ముందు చేపట్టాల్సిన చర్యల గురించి మంత్రులు సమీక్షించారు. సంబంధిత ఉన్నతాధికారులతో సుమారు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధిపై సవివరంగా చర్చించారు. సమావేశానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశానుసారం సెప్టెంబర్ 15న అసెంబ్లీ ఆవరణలో ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులతో జరిపిన మీటింగ్ కు కొనసాగింపుగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సంబంధిత ఉన్నతాధికారులు రాహుల్ బొజ్జ, డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,యోగితా రాణా, క్రిస్టినా జడ్ చోంగ్తూ, కరుణాకర్, హన్మంతు నాయక్, సర్వేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కావాలనే నిప్పంటించాడు

- బాలికపై దాడి ఘటనలో పోలీసుల వెల్లడి

నవ తెలంగాణ– ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

బాలికపై లైంగికదాడికి యత్నించి పెట్రోల్ పోసి దహనానికి పాల్పడిన కేసులో నిందితున్ని పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. చంపాలన్న ఉద్దేశంతో కావాలనే నిప్పంటించినట్టు నిందితుడు మారయ్య (25) తెలిపాడని ఖమ్మం వన్‌టౌన్ సీఐ చిట్టిబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఖమ్మంలోని పార్శీబంధంలో నివసించే అల్లం సుబ్బారావు ఇంట్లో పనిచేస్తున్న బాలిక (13) పై గతనెల 19వ తేదీన సుబ్బారావు కుమారుడు మారయ్య లైంగికదాడికి యత్నించాడు.

ఆమె ప్రతిఘటించడంతో కోపోద్రిక్తుడై బాలికను చంపాలనే ఉద్దేశంతోనే పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘటనపై బాధితురాలి తండ్రి ఉప్పలయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మారయ్యను మంగళవారం అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్టు సీఐ తెలిపారు. మెరుగైన చికిత్స కోసం బాధితురాలిని హైదరాబాద్‌కు తరలించారు.

ఉపాధి శిక్షణపై జర్మనీతో ఒప్పందం

- కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి వెల్లడి

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు జర్మనీ ప్రభుత్వం సంస్థలైన గిజ్, సైమెన్స్ సంస్థలతో కార్మిక శాఖ ఒప్పందం చేసుకున్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. ఐటీఐలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు జర్మన్ పద్ధతిలో శిక్షణ ఇవ్వడమే దీని లక్ష్యమని పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్‌లో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా 4821 మంది విద్యార్థులకు అధునాతన యంత్రాల మీద శిక్షణ పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఐ రాణి కుముదిని, కార్మిక శాఖ సంచాలకులు కెవై నాయక్, సైమెన్ కంపెనీ ప్రతినిధులు శంకర్, నాగేష్ పాల్గొన్నారు.

పేదల భూములు లాక్కుంటే ఉద్యమమే..

ప్రభుత్వానికి రైతు, వ్యకాస, కేవీపీఎస్ సంఘాలు హెచ్చరిక

నవతెలంగాణ – చిట్యాల

ఇండస్ట్రియల్ పార్కు పేరుతో పేదల భూములను లాక్కుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సాగర్, ఆర్.వెంకట్రాములు, టి.స్కైలాబ్‌బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మంగళవారం వారు పర్యటించారు. ఇండస్ట్రియల్ పార్కులో భూములు కోల్పోతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేదలు, రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామన్న సీఎం కేసీఆర్ ఇలా మాట మార్చడం సరికాదన్నారు. పేదలకు మూడెకరాల భూ పంపిణీ ఏమోగానీ ఉన్న భూములనూ లాక్కొనే పనిలో పడ్డారని విమర్శించారు. వెలిమినేడు, గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాల్లో రాంకీ సంస్థ కొనుగోలు చేసిన భూములు, డేరా బాబా భూములు వందలాది ఎకరాలు ఉన్నాయని, వాటిని వదిలేసి పేదల భూములపై కన్నెయడం సరికాదని అన్నారు. పేద రైతుల భూములను బలవంతంగా తీసుకుంటే సహించేది లేదన్నారు. రైతుల భూములు తీసుకోవద్దని వెలిమినేడు గ్రామ పంచాయతీ పాలకవర్గం, చిట్యాల మండల పరిషత్ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసినా రైతులకు నోటీసులు ఇవ్వడం అన్యాయమన్నారు. ఈ పర్యటనలో వారి వెంట వివిధ ప్రజాసంఘాల నాయకులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను, మల్లం మహేష్, పామనుగుల్ల అచ్చాలు, ఐతరాజు నర్సింహా, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు ఉన్నారు.

పార్టీకి, ప్రజాసంఘాలకు తీరనిలోటు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య కుటుంబాన్ని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు పరామర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సున్నం రాజయ్య భార్య చుక్కమ్మ, కుమారుడు చందర్‌రావు, మనవరాలు దుర్గను కలిసి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రాజయ్య తల్లికి సంబంధించిన సమాచారాన్ని అడిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సున్నం రాజయ్య నిర్వహించిన పాత్ర ఎనలేనిదని ఈ సందర్భంగా రాఘవులు గుర్తు చేశారు. చిన్నతనంలోనే కమ్యూనిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితులయ్యారని వివరించారు. చివరిదాకా నమ్మిన సిద్ధాంతానికి అంకితమై పనిచేసిన గొప్ప నాయకుడని అభిప్రాయపడ్డారు. సున్నం రాజయ్య లేని లోటు కుటుంబానికే కాకుండా పార్టీకి, ప్రజాసంఘాలకు తీరనిలోటని అన్నారు. పార్టీ, ప్రజాసంఘాలన్నీ ఆయన కుటుంబానికి ఎల్లవేళల అండుబాటులో ఉంటాయని చుక్కమ్మకు చెప్పారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ నాయకులు అన్నవరపు కనకయ్య, పుల్లయ్య ఉన్నారు.

ప్రయివేటు విద్యాసంస్థల్లో సిబ్బందికి జీతాలివ్వాలి : సీపీఐ

ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి ప్రభుత్వ జీవో నెంబర్ 45 ప్రకారం వెంటనే వేతనాలు ఇవ్వాలని యాజమాన్యాలను సీపీఐ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. విద్యాసంవత్సరం లాభాల్లో ఉన్నపుడు చాలీచాలని వేతనాలిచ్చి, కరోనా సమయంలో ఫీజులు వసూలు కాలేదంటూ జీతాల్లో కోత విధించడం అన్యాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

30,723 కొలువులు భర్తీ

- టీఎస్‌పీఎస్సీ వెల్లడి
- గ్రూప్–4 ఫలితాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆవిర్భవించిన నాటి నుంచి ఇప్పటి వరకు 30,723 కొలువులు భర్తీ చేసినట్టు ప్రకటించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ ముఖ్యకార్యదర్శి ఎ వాణీప్రసాద్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 1,595 పోస్టులకు గ్రూప్–4 ఫలితాలు విడుదల చేశామని తెలిపారు. గ్రూప్–4లో 1098 జూనియర్ అసిస్టెంట్, 450 టైపిస్ట్, 44 స్టెనో (ఇంగ్లీష్), మూడు స్టెనో (తెలుగు), 11 ఇతర శాఖలకు చెందిన పోస్టులున్నాయని వివరించారు. 1098లో 1090 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేశామన్నారు. అర్హులైన అభ్యర్థులు లేనందున ఎనిమిది పోస్టులను భర్తీ చేయలేదన్నారు. కోర్టు కేసుల కారణంగా నాలుగు పోస్టులకు ఫలితాలు ప్రకటించలేదన్నారు. 450 టైపిస్ట్ పోస్టుల్లో 25 పోస్టులకు అర్హులైన అభ్యర్థుల్లేనందున భర్తీ చేయలేదని, ఒక పోస్టు కోర్టు కేసులో ఉందన్నారు. 44 స్టెనో (ఇంగ్లీష్) పోస్టులకు 39 మందికి ఎంపిక చేశామని తెలిపారు. మూడు స్టెనో (తెలుగు) పోస్టులను అర్హులైన అభ్యర్థులేక భర్తీ చేయలేదన్నారు. మార్చిలో ఫలితాలు ప్రకటించి నియామకాలు చేపట్టాల్సి ఉన్నా కోవిడ్ నేపథ్యంలో ఆలస్యమైందన్నారు. గ్రూప్–4 పోస్టుల భర్తీకి సంబంధించి టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ ఘంటా చక్రపాణి అధ్యక్షతన సమావేశం జరిగిందని తెలిపారు.

దోబీ పనుల కాంట్రాక్టులు రజకులకే ఇవ్వాలి

- మంత్రి గంగులకు రజక వత్తిదారుల సంఘం వినతి

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

దోబీ పనుల కాంట్రాక్టులు రజకులకే ఇవ్వాలని తెలంగాణ రజకవృత్తిదారుల సంఘం కోరింది. ఈమేరకు మంగళవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు సంఘం రాష్ట్ర నాయకులు వినతిపత్రం సమర్పించారు. కరోనా కారణంగా రాష్ట్రంలోని రజకవృత్తిదారులు గత ఏడు నెలలుగా పనులులేక పస్తులతో అలమటిస్తున్నారని పేర్కొన్నారు. వారిని ఇండ్లలోకి ఎవరూ రానివ్వకపోవడంతో ఇస్త్రీ పనులు, బట్టలు ఉతికే పనులు లేకుండాపోయాయని తెలిపారు. ప్రభుత్వ సంస్థల ధోబీ పనులను రజక వత్తిదారులకు అందించేలా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. వీటిన్నింటిపై మంత్రి స్పందిస్తూ ముఖ్యమంత్రితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, ఉపాధ్యక్షులు జి నరేష్, శ్రీనివాస్, మల్లేశం, దన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

CYIENT
Cyient Limited
4th Floor, 'A' Wing, Plot No. 11, Software Units Layout,
Infocity, Madhapur, Hyderabad – 500 081.
Ph: 040-67641322, Email: Company.secretary@cyient.com;
Website: www.cyient.com
CIN: L72200TG1991PLC013134

NOTICE

Notice is hereby given that, pursuant to Regulation 47 read with Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, a Meeting of the Board of Directors of the Company will be held on Thursday, 15 October 2020, *inter alia*, to take on record the un-audited financial results for the quarter and half year ended 30 September 2020.

For Cyient Limited
Sd/-
Ravi Kumar Nukala
Dy. Company Secretary

Place: Hyderabad
Date: 6 October 2020

మున్సిపల్ కార్మికులతో మరుగుదొడ్లు కడిగించాలనే మెమో నెంబర్ 9646ను ఉపసంహరించుకోవాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కమర్ అలీ, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పురపాలకశాఖ కమీషనర్ సత్యనారాయణకు ఈమెయిల్ ద్వారా వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ఆచరణ సాధ్యం కాని నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే కరోనా వైరస్ నుంచి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కార్మికులు పని గంటలతో నిమిత్తం లేకుండా శ్రమిస్తున్నారని తెలిపారు.

INCON ENGINEERS LIMITED
CIN: L74210TG1970PLC001319
Regd. Office:B-6/3,I.D.A. Uppal, Hyderabad-500039
Ph..+91-40-27203943 Fax: +91-40-27201271
Email: incon@incon.in / inconengineers@gmail.com, Website: www.incon.in

50వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీల చట్టం, 2013 (ది అక్ట్), దానిలో పేర్కొన్న రూల్స్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖచే జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెం. 14/2020, తేది. 8 ఏప్రిల్, 2020 మరియు జనరల్ సర్క్యులర్ నెం. 17/2020, తేది. 13 ఏప్రిల్, 2020తో చదవగల జనరల్ సర్క్యులర్ నెం. 20/2020, తేది. 5 మే, 2020 యొక్క నియమాలను అనుసరించి, ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లు వ్యాపార నిర్వహణకు వీడియోఏజిఎం ద్వారా కంపనీ యొక్క 50వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజిఎం") **సోమవారం, 02 నవంబర్, 2020న ఉ. 10.30గం.లకు** నిర్వహించబడును. సభ్యుల రిజిస్టర్ గురువారం, 24 సెప్టెంబర్, 2020 నుండి బుధవారం, 30 సెప్టెంబర్, 2020 వరకు మూసివుండును. ఏజిఎం నోటీసు మరియు ఆర్థిక సంవత్సరం 2019-20 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఐమెయిల్ ఐడిలు నమోదుచేసిన వారికి సోమవారం, 5 అక్టోబర్, 2020న సభ్యులందరికీ పంపబడినవి. పై పేర్కొన్న సభ్యులర్హులు అనుసరించి, వార్షిక రిపోర్టును కంపెనీ ప్రింట్ చేయలేదు మరియు కాపుని వార్షిక రిపోర్టు యొక్క హార్డు కాపీలు కల్పించబడలేదు.

కటాఫ్ తేది అనగా మంగళవారం, 27 అక్టోబర్, 2020 నాటికి ఫిజికల్ రూపంలో లేదా డిమేటిరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగిన సభ్యులు ఏజిఎం వేదిక ("రిమోట్ ఇ-ఓటింగ్") కాకుండా ఇతర ప్రదేశం నుండి ఎన్ఎస్‌డిఎల్ యొక్క ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా సాధారణ మరియు ప్రత్యేక వ్యాపారాలపై ఎలక్ట్రానిక్స్ వారి ఓటును వినియోగించ వచ్చును. సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా:

1) ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా సాధారణ మరియు ప్రత్యేక వ్యాపారాల సంబంధించి ఎలక్ట్రానిక్ విధానంచే ఓటింగ్ ద్వారా నిర్వహించబడును;
2) రిమోట్ ఇ-ఓటింగ్ శుక్రవారం, 30 అక్టోబర్, 2020న ఉ. 09.00గం.లకు ప్రారంభమగును.
3) రిమోట్ ఇ-ఓటింగ్ బుధవారం, 1 నవంబర్, 2020న సా. 5.00గం.లకు
4) ఎలక్ట్రానిక్ విధానంచే ఓటు అర్హతను నిర్ణయించుటకు కటాఫ్ తేది మంగళవారం, 27 అక్టోబర్, 2020
5) కంపెనీ యొక్క వాటాలను కొనుగోలుచేసిన మరియు ఏజిఎం నోటీసు డిస్పాచ్ తరువాత కంపెనీ యొక్క సభ్యుడిగా మారినా మరియు కటాఫ్ తేది అనగా మంగళవారం, 27 అక్టోబర్, 2020 నాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి, దిగువ ఇమెయిల్ ఐడిలు: info@vccilindia.com, online@vccilindia.comకు అభ్యర్థనను పంపించుటచే లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.

సభ్యులు గమనించాల్సిందేమనగా:
ఎ) ఓటింగ్ కొరకు సరైన తేది మరియు సమయం తరువాత రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ డిసేబుల్ చేయబడును మరియు ఒక్కసారి సభ్యులచే తీర్మానంపై ఓటును వినియోగిస్తే, తదనంతరం సభ్యులు దానిని మార్చులకు వీలుండదు;
బి) ఏజిఎం వద్ద ఓటింగ్ కొరకు వసతి అనునది ఎన్ఎస్‌డిఎల్ చే ఇ-ఓటింగ్ ద్వారా అందుబాటులో ఉంటుంది.
సి) ఏజిఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును ఇదివరకే వినియోగించిన సభ్యులు ఏజిఎం కూడాను హాజరు కావచ్చును కానీ మళ్లీ వారి ఓటును వినియోగించుటకు అనుమతి లేదు.
ఇ-ఓటింగ్‌పై సూచనలతోపాటుగా ఏజిఎం నోటీసు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు ఎన్ఎస్‌డిఎల్ వెబ్‌సైట్స్: www.bseindia. com, www.evotingindia.com పై కూడా లభిస్తుంది.

For INCON ENGINEERS LTD.,
సం/-
శ్రీధర్ చౌదరి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-10-2020

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)
IDFC FIRST Bank
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హార్రింగ్టన్ రోడ్, చెట్‌పెట్, చెన్నై-600031.
TEL: +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

అనుబంధం 4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకదారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది:**05.12.2019** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1) మెసర్స్ ముక్తరం ఫ్లవర్ మార్ట్, 2) ముర్తుజా అహ్మద్, 3) హైదరాబాద్ ఫ్లవర్ మార్ట్, 4) లతీఫ్ అర్షద్** వారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **తేది. 28.11.2019** నాటికి **రూ.1,96,38,286.31 (రూపాయలు ఒకకోటి తొంభైఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఆరు మరియు ముప్పైఒక పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద ఆతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని **5 అక్టోబర్, 2020న** లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధంగానూ లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)** వారికి **రూ.1,96,38,286.31 (రూపాయలు ఒకకోటి తొంభైఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఆరు మరియు ముప్పైఒక పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీని చెల్లించుటకులోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలను రుణగ్రహీతలు శ్రద్ధపెట్టగలరు.

స్థిరాస్తుల యొక్క వివరణ:

1) ఆఫుపురా, నాంపల్లి, హైదరాబాద్-500001 వద్దగల 350 చ.గ.ల విస్తీర్ణపు స్థలంతో ఎంసిహెచ్ నెం.11-1-306 (పాత ఇంటి యొక్క పార్ట్), క్రొత్త నెం.లు 11-1-306, 306/1, 306/ఎ, 306/2, 306/3, 308, 309 **కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం** మరియు సరిహద్దులు దిగువ విధంగా కలవు: ఉత్తరం: ఇ.నెం.11-1-307, దక్షిణం: ఇ.నెం.11-1-305, తూర్పు: 20'-0" వెడల్పురోడ్డు, పడమర: మెయిన్ రోడ్ ఆఫుపురా.
2) ఆఫుపురా, హైదరాబాద్-500001 వద్దగల ఇంటి ఎం.నెం.11-1-306 (పాత నెం.8 యొక్క పార్ట్), క్రొత్త నెం.11-1-306/1, 11-1-308 మరియు 309, 11-1-306/ఎ, 11-1-306/2 మరియు 11-1-306/3.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)

తేది: 05-10-2020
ప్రదేశం: హైదరాబాద్.
రుణ ఖాతా నెం: 14609765, 9083398 & 9436842.

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT A PROSPECTUS ANNOUNCEMENT. THIS DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE FOR SECURITIES. NOT FOR PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY OUTSIDE INDIA.

LIKHITHA INFRASTRUCTURE LIMITED

Our Company was incorporated under the provisions of the Companies Act, 1956 as "Likhitha Constructions Private Limited" on August 06, 1998, as a private limited company vide Certificate of Incorporation issued by RoC, Hyderabad, Andhra Pradesh. Our Company's name was subsequently changed to "Likhitha Infrastructure Private Limited" pursuant to a Fresh Certificate of Incorporation consequent upon change of name dated March 30, 2011 issued by RoC, Hyderabad, Andhra Pradesh. Subsequently, our Company was converted into a public limited company and the name of our Company changed to "Likhitha Infrastructure Limited" pursuant to a shareholders' resolution passed at the Extra-Ordinary General Meeting of our Company held on January 11, 2019 and a Fresh Certificate of Incorporation dated February 12, 2019 was issued by the RoC, Hyderabad. For details on change of name and registered office of our Company, please refer to chapter titled "History and Certain Corporate Matters" beginning on page 145 of the Red Herring Prospectus (**"RHP"**).

Registered office: Flat No. 701, Plot No.8-3-940 and 8-3-940/A to E, Tirumala Shah Residency, Yellareddy Guda, Ameerpet, Hyderabad-500073, Telangana, India | **Telephone:** +91 40-23752657 | **Email:** cs@likhitha.in | **Website:** www.likhitha.co.in|
Contact Person: Mr. Santhosh Kumar Gunemoni, Company Secretary and Compliance Officer;
Corporate Identity Number: U45200TG1998PLC029911

**OU